


చిత్తూరుకు త్వరలో పుష్కలంగా తాగునీరు

చిత్తూరుఅర్బన్: చిత్తూరు తాగునీటి సమస్యపై స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు బుధవారం జిల్లా ప్రజాఆరోగ్య సాంకేతిక అధికారి డీఈ పుష్పగిరి నాయక్‌ను కలసి చర్చించారు. పీలేరు సమీపంలోని అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరుకి త్వరలో తాగునీరు తీసుకురానున్నట్లు తెలిపారు. అమత పథకం కింద రూ.270కోట్లతో ఈపథకం ప్రారంభమైందన్నారు. అడవిపల్లి నుండి పైప్‌లైన్ ద్వారా దామలచెరువు వరకు నీటిని తరలించి, అక్కడ శుద్ధిచేసి అదే పైప్‌లైన్ ద్వారా చిత్తూరు కార్పొరేషన్ వరకు నీటిని అందిస్తామని, తదుపరి కార్పొరేషన్ వారు ఇంటింటికి త్రాగునీటిని అందిస్తారన్నారు. వీలైతే ఈ సంవత్సరం ఆఖరుకు నిరంధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు తాండవ మూర్తి, కార్యదర్శి శివకుమార్, సభ్యులు సత్య, కేశవరెడ్డి అజ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

జయహో ఇస్రో



'చందమామ రావే.. జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. గోగుపూలు తేవే.. అని ఇన్నాళ్లూ చిన్నారులకు అన్నం తినిపిస్తూ పాట పాడేవాళ్లు తల్లులు.. ఇపుడు ఏకంగా 'చందమామ'నే ముద్దాడి జాతీయ జెండా ఎగురవేసిన దేశంగా ఇస్రో కీర్తి సాధించింది. అగ్రదేశాలకు సాధ్యం కాని అద్భుతాన్ని 'భారత్' శాస్త్రవేత్తలు చేసి చూపించారు.. బుధవారం సాయంత్రం చంద్రునిపై చంద్రయాన్-3 ల్యాండ్ అయిన వేళ నిజంగానే అమృత ఘట్టం.. సైన్స్ ద్వారా ఏదైనా సాధ్యమేనని మరోసారి రుజువయ్యింది. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అంబరాలు సంబరాన్నంటాయి.



- జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3
- అగ్రదేశాలకు సాధ్యం కాని అద్భుత ఘట్టం
- చంద్రమామపై మన జాతీయజెండా రెపరెపలు



ప్రజాశక్తి-సూళ్లూరుపేట , యంత్రాంగం

అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు ధీటుగా భారత శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు ఎవరు టచ్ చేయని జాబిల్లి దక్షిణ ధ్రువం పై భారత శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం బుధవారం సాయంత్రం 6.04 గంటలకు సాఫ్ట్ లాండింగ్ అయింది. ఈ క్షణం కోసం 140 కోట్ల మంది భారతీయులు ఆసక్తిగా ఎదురు చూశారు. ప్రపంచంలోని నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధన సంస్థలు భారత్ వైపు దష్టి మళ్లించాయి. ఇటీవలే రష్యా ప్రయోగించిన లునా-25 ఉపగ్రహం చంద్రునిపై కుప్పకూలడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3 పై ఉంటుందేమో అని కొందరు సందేహం వ్యక్తం చేశారు. అయితే ప్రపంచ దేశాలకు ధీటుగా ఇస్రో శాస్త్రవేత్తలు సమాధానం ఇచ్చారు.

జూలై 14న శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన యజ్ఞంలో భారత శాస్త్రవేత్తలు చరిత్ర సష్టించారు. ఇంతవరకు అగ్రరాజ్యాలు సైతం సాధించలేని చంద్రుని దక్షిణ ధ్రువం మీద పరిశోధనలు మన శాస్త్రవేత్తలు నిరంతర కషితో పోరాటం చేశారు. గత నెల 14న మన తిరుపతి జిల్లా శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం 40 రోజుల ప్రయాణంలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా చంద్రుని దగ్గరగా వెళ్లి భారత జెండాను రెపరెపలాడించింది. ఇప్పుడు చీకటిగా ఉండే జాబిల్లి దక్షిణ ధవం మీద వెలుగులు విరజిమ్మే అవకాశం మన చంద్రయాన్‌కు వచ్చింది. అంతరిక్ష పరిశోధనల్లో ఆరితేరిన అమెరికా, రష్యా, చైనా దేశాలకు ఇది సాధ్యం కాలేదు. అందుచేతనే ఈసా, నాసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధన సంస్థలో ప్రస్తుతం చంద్రయాన్-3ని ప్రపంచ దేశాలు కన్నెత్తి చూసేలా చేశాయి. ఇస్రో శాస్త్రవేత్తలు ఎంతోమంది చంద్రయాన్-3 అనుకున్న లక్ష్యం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. గతంలో జరిగిన చంద్రయన్-2 ప్రయోగం చివరి దశల్లో నిరాశ పరిచినప్పటికీ అప్పటి ఆర్బిటర్ నాలుగేళ్లుగా పరిశోధనలు చేస్తూనే ఉంది. అప్పట్లో చైర్మన్ గా ఉన్న శివన్ అసంతప్తి చెందినప్పటికీ, ప్రస్తుత చంద్రయాన్-3 ప్రయాణంపై ప్రస్తుతం ఇస్రో చైర్మన్ వరుస విజయాలు సాధిస్తున్న ఎస్.సోమనాథ్ మొదటి నుండి నమ్మకంతో ఉన్నారు. కొన్ని మార్పులు సాఫ్ట్ లాండింగ్ కు అనుకూలంగా ఉన్నాయని ఆయన చెబుతూనే వచ్చారు. అటు కేంద్ర ప్రభుత్వం పెద్దలతో ఇటు సహచర శాస్త్రవేత్తలతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ ప్రయోగంపై ధీమాను వ్యక్తం చేశారు.

చంద్రయాన్ -3 సక్సెస్ పై సంబరాలు


యాదమరిలో..

యాదమరి: చంద్రాయన్-3 విజయవంత కావడంతో మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు కేరింతలు కొడుతూ జాతీయ జెండాకు వందనాలు చేశారు. ఉపాధ్యాయులు కనకాచారి, నరసింహారెడ్డి భాస్కర్ రెడ్డి, ఖాధర్ బాషా ఉన్నారు.

బంగారుపాళ్యం: చంద్రాయన్-3 విజయవంత కావడంతో మండల కేంద్రంలోని ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఈసంరదర్భంగా టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.

నగరి: చంద్రయాన్ విజయవంతం కావడంపై స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, స్వంచ్ఛంద సంస్థల వారు సంబరాలు చేసుకున్నారు. టవర్‌క్లాక్ సెంటర్‌లో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. జాతీయ పతాకాన్ని చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.


నగరిలో..


బంగారుపాళ్యంలో..

చిత్తూరు అర్బన్: కట్టమంచి బాబి ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ టపాసులు పేల్చి భారత ప్రజలు అందరికీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి, క్రాంతి, కిషోర్ కుమార్‌రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నిశ్చల్ కృష్ణ పాల్గొన్నారు.

సోమల: శ్రీహరికోట ఇస్రో కేంద్రం నుండి ప్రయోగించిన చంద్రయాన్- 3 విజయవంతంగా చంద్రుడిపై ల్యాండింగ్ కావడంతో ఐరాల మండలం చుక్కా వారి పల్లెలో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఐరాల మండలం వేదగిరి వారి పల్లి గ్రామానికి చెందిన చుక్కావారిపల్లె నివాసి చంద్రయ్య, చిన్నక్క దంపతుల కుమారుడు దేవకుమార్ శ్రీహరికోట ఇస్రో అంతరిక్ష కేంద్రంలో సైంటిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగం విజయవంతమై చంద్రుడిపై కాలు మోపడంతో టీవీలలో వీక్షించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏఎన్ఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న గీతాకు దేవకుమార్ తమ్ముడు కావడంతో ఆమె ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేశారు.


చంద్రయాన్- 3 విజయోత్సవంలో సైంటిస్ట్ దేవకుమార్

'టంగుటూరి' సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరుపేద కుటుంబంలో పుట్టి, ఆంగ్లేయులకు ఎదురొడ్డి పోరాటాలు సాగించి, ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి, భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన మీటింగ్ హాల్‌లో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1953 నుంచి 1955 వరకు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలందించారని, భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటులో టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు ఎంతో విలువైనవని, ఆంధ్ర రాజకీయాలలో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తులలో ప్రకాశం ఒకరని, ప్రత్యేకాంధ్ర రాష్ట్రసాధనలో నిర్ణాయక పాత్ర పోషించారని తెలిపారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీ భాష, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, అధికారులు పాల్గొన్నారు.


టంగుటూరి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

ఇంటినంబర్లు ఇచ్చి.. ఓటు కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో అన్ని మండలాల్లోనూ కొత్తకాలనీలో ఏర్పాటు అయిన చోట డోర్ నెంబర్లు కేటాయించి, ఓటు హక్కు వెంటనే కల్పించాలని బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ ఓట్ల సర్వే కార్యక్రమం నెలరోజులవుతున్న పార్టీ నుంచి ఇచ్చిన బిఎల్ఎలను ఉపయోగించుకోవడం లేదని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. బిఎల్వోలు మాత్రమే సర్వేలు చేసి ఇచ్చేస్తున్నారని ఇవి అవకతకులకు అవకాశం ఉందని తెలిపారు. వాటిని అరికట్టాలని తెలపగా కలెక్టర్ స్పందిస్తూ ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు తన దష్టికి తెస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో వేలాది మంది కొత్తకాలనీలో జీవనం సాగిస్తున్నారని వారికి గతంలో ఉన్న ఇంటి దగ్గర ఓటు రద్దు అవుతుందని ప్రస్తుతం ఉన్నచోట ఓటు హక్కు కల్పించాలని, దానికి డోర్‌నెంబరు లేకపోవడంతో ఓటు ఇవ్వలేమని బిఎల్వోలు చెప్తున్నారని, వాటికి డోర్ నెంబర్లు వెంటనే ఏర్పాటు చేసి ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ డోర్ నెంబర్లు ఏర్పాటు చేసే బాధ్యత వెంటనే తీసుకుంటామని హామీ ఇచ్చారు.

డీజిల్ అక్రమ రవాణా అరికట్టండి

జేసీకి టిడిపి వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కర్ణాటక నుండి డీజిల్ అక్రమ రవాణా చేస్తూ రాష్ట్ర ఖజానాకి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకు టిడిపి ప్రతినిధులు వివిధ సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్న వైద్యశాలలో నాసిరకమైన భోజనాలు పెడుతున్నారని, కనీసం మందులు మాత్రలు లేవని, స్కానింగ్ చేసుకోమని ప్రైవేట్ సెంటర్‌కి పంపిస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్న కందిపప్పు అత్యంత నాసిరకంగా ఉందని, చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు ఈ కందిపప్పును తిని తీవ్రమైన అనారోగ్య సమస్య ఎదుర్కొంటున్నారని విమర్శించారు. జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో వీఆర్వోలు లేక రెవెన్యూ సేవలు స్తంభించి ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, ఇతర నాయకులు జెసి దృష్టికి తీసుకొచ్చారు.

పోలీసుల అండతో దౌర్జన్యాలు

బిసివైపి అధ్యక్షులు రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి పోలీసుల అండతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, శాంతి భద్రతలు కాపాడాల్సిన జిల్లా ఎస్పీ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారంటూ పుంగనూరు ఘటనలో చిత్తూరు సబ్‌జైల్లో ఉన్న వారిని బిసివైపి అధ్యక్షులు రామచంద్ర యాదవ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు ఘటనలో జిల్లా ఎస్పీ వ్యవహరించిన తీరు వల్లే ఘర్షలు చోటు చేసుకున్నాయని, కేసులు పెట్టాల్సి వస్తే మంత్రి పెద్దిరెడ్డి, జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డిపై పెట్టాలన్నారు. ఇసుక, గనులు, ఎర్రచందనం యద్ధేచ్ఛగా దోపిడీ చేస్తుంటే అరిక్టలేని ఎస్పీ ప్రతి పక్షాలపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఆరునెలల్లో పుంగనూరులో పెద్దిరెడ్డి ఓడిపోవడం తథ్యమని విదేశాల్లో తలదాచుకోక తప్పదన్నారు. నేడు అధికార పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు ఖచ్చితంగా సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సబ్‌జైల్లో ఉన్న వారిని పరామర్శించేందు వచ్చిన తనను జైల్ అధికారులు ఇబ్బంది పెట్టారన్నారు. పుంగనూరు ఘటనకు పూర్తిగా జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలన్నారు. తాను రాజకీయ మార్పు కోసమే భారతీయ చైతన్య యువజన పార్టీని ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు.


చిత్తూరు సబ్‌జైల్ ఎదుట రామచంద్రయాదవ్

సీఎం సభను విజయవంతం చేద్దాం: కలెక్టర్

పర్యటన ఏర్పాట్లను, బహిరంగ సభ, హెలిపాడ్ ప్రదేశాల పరిశీలన


సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి- నగరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 28న చిత్తూరు జిల్లా నగరి పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఈనెల 28న నిర్వహించనున్న జగనన్న విద్యాదీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలసి బహిరంగ సభ, ముఖ్యమంత్రి అరైవల్, డిపార్చర్‌లకు హెలిపాడ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈపర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగరి ఆర్డీఓలు సుజన, మున్సిపల్ కమీషనర్ వెంకట రమణారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం నగరి మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆగమనం, తిరుగు ప్రయాణానికి సంబంధించి హెలిప్యాడ్ నిర్మాణం ఏర్పాట్లను పర్యవేక్షించాలని, హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి రోడ్‌షోగా నగరిలోని టవర్ క్లాక్, మున్సిపల్ ఆఫీసు మీదుగా సభా వేదికకు రానున్న సందర్భంగా దారి పొడవునా బ్యారీకేడ్‌లు ఏర్పాటుచేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సభావేదిక దగ్గర ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాల్లో భాగంగా 3 నిర్మాణాలకు శంఖుస్థాపనలు చేస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చూసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులతో గ్రూప్ ఫోటోకు సంబంధించి ఏర్పాట్లను డిఆర్డిఏ పిడి తులసిని పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శాఖల వారీగా వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో ఎఎస్‌పి సుధాకర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్‌ఈలు చంద్రశేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ కష్ణారెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, డ్వామా, మెప్మా, డిఆర్‌డిఏ పిడిలు తులసి, రాధమ్మ, గంగాభవాని, సాంఘిక సంక్షేమ అధికారి రాజ్యలక్ష్మి, డిఎం అండ్‌హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి, డీఈఓ విజయేంద్ర రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకట రమణారెడ్డి, సిపిఓ ఉమాదేవి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, చిత్తూరు, కుప్పం ఆర్డీఓలు రేణుక, శివయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

పోలింగ్ బూత్‌ల వారీగా వివరాలను అందిస్తాం: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల మార్పులు, చేర్పులు కార్యక్రమం అత్యంత్య పారదర్శకంగా నిర్వహించబడిందని, పోలింగ్ బూత్ వారీగా జాబితాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ రాజశేఖర్‌తో కలిసి కలెక్టర్ ఓటర్ల జాబితా సవరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని, ఈ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. ప్రతి మూడునెలలకు ఒకసారి ఓటర్ల సవరణ ప్రక్రియలో జరిగిన మార్పులు చేర్పులకు సంబంధించి జాబితాలు సాఫ్ట్‌కాపీ ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం సర్వే పూర్తి అయిందని టెక్నికల్ సమస్యలు ఉండటం వల్ల కొంత జాప్యం జరిగిన బిఎల్వోలు ఆన్లైన్‌లో సకాలంలో చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులుగా మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, సురేంద్ర కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ ప్రతినిధులుగా మోహన్, సిపిఎం ప్రతినిధిగా గంగరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి పరదేశి, బిజెపి ప్రతినిధిగా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.


రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సమస్యల స్టేషన్..

- అంతంత మాత్రంగా సౌకర్యాలు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పేరుకే మోడల్ రైల్వేస్టేషన్ ఇక్కడ అన్ని సమస్యలే. చిత్తూరు రైల్వేస్టేషన్లు ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కనీస వసతులైన తాగునీరు, మరుగుదొడ్ల వంటి వసతుల పరిస్థితి అంతమాత్రమే దీంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. చిత్తూరు రైల్వేస్టేషన్లో ప్రధానంగా మూడు ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం మాత్రమే పూర్తిస్థాయిలో పైకప్పు రేకులు ఉండగా రెండో, మూడు ప్లాట్‌ఫామ్స్ పూర్తిస్థాయిలో పైకప్పు లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రైలు ఎక్కేందుకు వచ్చే ప్రయాణీకులు రైలు వచ్చే వరకు వేచి ఉండాల్సిన దుస్థితి.

రైల్వేస్టేషన్ ఆదాయం బాగా పెరిగిన ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో రైల్వేశాఖ దష్టి పెట్టడం లేదు. ప్రతిరోజు చిత్తూరు రైల్వేస్టేషన్ నుంచి వందలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. అయితే ఇక్కడి సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉండటంతోపాటు రైల్వేస్టేషన్లో విభాగాల్లో సిబ్బంది కొరత సైతం ఉంది.

ఆగని ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ప్రతిరోజు చిత్తూరు రైల్వేస్టేషన్ మీదుగా అనేక రైతుల వెళ్ళుతున్నా చిత్తూరు స్టేషన్‌లో మాత్రం ఆగే పరిస్థితి లేదు. మోడ్రన్ రైల్వే స్టేషన్ అధునీకరిస్తాం, అభివృద్ధి మాత్రం శూన్యమనే చెప్పాలి. నిధులు కేటాయింపుల లేకపోవడం ఓ కారణంగా తెలుస్తోంది. కొన్ని ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని స్థానికులు కోరుతున్నారు. చిత్తూరులో పర్యటించిన రైల్వే సహాయ మంత్రులు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు చెన్నై ఎక్స్ప్రెస్ రైలు చిత్తూరు వరకు పొడిగించాలని విన్నతులు ఇచ్చినా ఫలితం లేదు. 10 సంవత్సరాల క్రితం కాట్పాడికి తిరుపతి మధ్య డబుల్ లైన్ పనులు ప్రారంభించారని అప్పటి పాలకవర్గం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దక్షిణ మధ్య రైల్వే నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిసింది. అయితే పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా కాట్పాడి నుండి తిరుపతి డబుల్ లైన్ పనులు వ్యవహారం అటకెక్కినట్లు తెలుస్తోంది. డబుల్‌లైన్ పనులు జరిగితే అనేక రైళ్లు ఈమార్గం గుండా వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి చిత్తూరు నగరంలోని రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు: తహశీల్దార్

ప్రజాశక్తి- యాదమరి:

మండలంలోని భూసమస్యల పరిష్కరించేందుకు అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ హనుమంతు తెలిపారు. ఆయన ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. మండలంలోని భూమికి సంబంధించిన సమస్యలను రెవెన్యూ సిబ్బంది రైతులతో చర్చించి వారి వద్ద ఉన్న రికార్డులను, క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతరం తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రజాశక్తి : మండలంలో ఎన్ని రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి? ఎంత భూమి ఉంది?

తహశీల్దార్: మండలంలో 24 రెవెన్యూ గ్రామాలున్నాయి. ఇందులో మొత్తం 380 907 ఎకరాల భూములు ఉన్నాయి .అందులో ఫారెస్ట్ భూములు 13091 ఎకరాలు ఉన్నాయి.

ప్రజాశక్తి : ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి.. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

తహశీల్దార్: ప్రభుత్వ భూములు ఇతర ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని గ్రామ రెవెన్యూ అధికారులకు, వీఆర్ఏలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజాప్రయోజనాలకు ఉద్దేశించే రహదారులు, చెరువులు, చెట్లు, ప్రభుత్వం చెందిన ఇతర ఆస్తులు పరిరక్షణ ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమణకు పాల్పడిన వారిపై రెవెన్యూ చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. ప్రభుత్వ భూములు ను ఎవరైనా ఆక్రమిస్తే గ్రామాల్లోని ప్రజలు ఫిర్యాదు చేయాలన్నారు.



ప్రజాశక్తి : మండలంలో జగనన్న లేఅవుట్లు కాలనీలు ఎన్ని వేశారు, ఎంతమందికి పట్టాలిచ్చారు?

తహశీల్దార్: మండల పరిధిలో జగనన్న కాలనీలో లేఅవుట్లు 16 గ్రామపంచాయతీలో ఏర్పాటు చేశాం. అందులో అర్హులైన వారికి 810 మందికి పట్టాలు మంజూరు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న ఇల్లు మంజూరు అయిన వారికి సర్టిఫికెట్లు అన్ని 1633 మంజూరు చేశాం. కోనపల్లి గ్రామ పంచాయతీలో వేసిన లేఅవుట్లు కోర్టుకేసు వల్ల పెండింగ్‌లో ఉంది. అది క్లియర్ అయితే అర్హులైన వారికి అందిస్తాము.

ప్రజాశక్తి : వైయస్సార్ జగనన్న రీ సర్వే గ్రామాల్లో జరుగుతుంది.?

తహశీల్దార్: వైయస్సార్ జగనన్న భూ రీసర్వే మొదటి విడతగా కొట్టాలం, డీకే చెరువు, మోడీపల్లి గ్రామాల్లో జరిగింది. పూర్తిస్థాయిలో సర్వే రాళ్లు నాటి రైతులకు రికార్డులు అందించాం. రెండో విడత రీసర్వేలో 186 నడింపల్లి, మజార కొత్తపల్లి, కమ్మపల్లి, జంగాలపల్లి, మాధవరం, ఓటివారిపల్లి గ్రామాల్లో రీసర్వే చేపట్టాం. సర్వేరాళ్లు 90శాతం నాటి కార్యక్రమం పూర్తిఅయ్యింది. మూడవ విడత రీసర్వే కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ గ్రామాల్లో గ్రామ కంఠాలు గుర్తింపు, ప్రభుత్వముల గుర్తింపు, గ్రామ సరిహద్దు రాళ్లు, చున్న మార్కింగ్ పూర్తి చేసాం.

ప్రజాశక్తి : అసైన్మెంట్ కమిటీలో ఎంతమంది రైతులకు అవకాశం కల్పించారు.?

తహశీల్దార్: ప్రభుత్వం చేపడుతున్న అసైన్మెంట్ కమిటీలో మండలంలోని సాగు చేసుకుంటున్న సుమారు 72 మంది రైతులకు గాను సుమారు 120 ఎకరాలకు పైగా అసైన్మెంట్ కమిటీలో నమోదు చేశాం. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో అసైన్మెంట్ కమిటీలో నమోదు కాని అర్హులైన రైతులు రెండవ విడత అసైన్మెంట్ కమిటీలో పేర్లు నమోదు చేసుకోవాలి.

అందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

ప్రజాశక్తి- కార్వేటినగరం: నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం మండలంలోని కేఎంపురం దళితవాడ, గొల్లకండిగా, గొల్లకండిగా దళితవాడ, కోటర్వేడు, కనికాపురం, వత్తులూరు, కోటర్వేడు దళితవాడ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కెఎం.పురం గ్రామాలలో ఒకే ఇంట్లో నలుగురికి కలిపి దాదాపుగా ఎనిమిది లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని తెలిపారు. ఏఇంటికి వెళ్లిన ఏదో ఒక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని దాంతో పేదలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. సర్పంచులు సరళ, షిలారాణి, ఎంపిటిసి ఆనంద్ ఆధ్వర్యంలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. తాగునీటి కోసం ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పురంధర్, సర్పంచులు ధనంజయవర్మ, శేఖర్‌రెడ్డి, పెరిస్వామిరెడ్డి, కృష్ణయాదవ్, వైస్‌చైర్మన్ గోపి, తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో మోహన్ మురళి, ఎంఈఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయతకు టంగుటూరి ప్రకాశం ప్రతీక



ప్రజాశక్తి- సోమల: టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు భాషా జాతీయతకు ప్రతీకగా నిలుస్తారని సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు అన్నారు. బుధవారం కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి వేడుకలను విద్యార్థులు, అధ్యాపక బందం ఘనంగా నిర్వహించారు. టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జయరాం, అధ్యాపకులు గౌతం, శివయ్య, సత్యనారాయణ, పుష్ప కుమార్, సంధ్య, గీత, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

పలమనేరు: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో స్థానిక కళామందిరంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షులు పి.తులసీనాథం నాయుడు, సభ్యులు పుష్ప, సుదర్శన్, శివశంకర్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజాశక్తి- పలమనేరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ తెలిపారు. బుధవారం పలమనేరు మున్సిపాలిటీ కొత్తపేట సచివాలయంకు సంబంధించిన 20, 21వ వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట సచివాలయ పరిధిలో సుమారు రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయాల ఏదా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వైస్‌చైర్మన్‌లు చాన్మకమాల్ బాషా, కిరణ్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ కోదండ రామయ్య, ఏరియా ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, వైస్‌చైర్మన్ ముజ్జు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద, సచివాలయం కన్వీనర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


వెలుగు సిబ్బందికి మరింత బాధ్యతలు



ప్రజాశక్తి- యాదమరి: వెలుగు మహిళ సమైఖ్య సిబ్బందిపై మరింత బాధ్యత పెరిగిందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు సమైఖ్య కార్యాలయంలో వెలుగు సిబ్బందితో కలసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెలుగు సిబ్బంది సంక్షేమం దష్ట్యా 23 శాతం వేతనాలు పెంచడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్‌చైర్మన్ ధనుంజయ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో భారీ కేక్‌కట్ చేశారు. అనంతరం వెలుగు సిబ్బంది సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాదమరి సర్పంచ్ ఝాన్సీ పలని, ఏపిఎం కల్పలతా రెడ్డి, వెలుగు సిసి లక్ష్మీపతి వెంకటేష్, నాయకులు బాబా, మనోహర్‌రెడ్డి, సంఘమిత్రాలు, సభ్యులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

పారిశుధ్య కార్మికుల నిరసన



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశం అమలు చేయాలని పారిశుద్ధ కార్మికుల జిల్లా అధ్యక్షులు మధు అన్నారు. బుధవారం మండల అభివద్ధి కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం అభివద్ధి కార్యాలయ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. జీవో నెంబర్ 680 ప్రకారం స్వచ్ఛభారత్ కార్మికులకు నెలకు రూ.10వేలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం గుర్తింపు కార్డులు ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను దష్టిలో ఉంచుకొని వేతనాలు పెంచాలని, టెండర్లకు సంబంధం లేకుండా కార్మికులందరినీ కొనసాగించాలని, యూనిఫాము ప్రమాద బీమా ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టర్ పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించి పంచాయతీ కార్మికులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే ప్రతి నెలా 5వ తారీఖు లోపు వేతనాలను చెల్లించాలని, పంచాయతీ నిధుల్లో ఏదో ఒక నిధిలో కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఈ సౌకర్యాలు అమలు చేసి పారిశుధ్య కార్మికులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, బాలాజీ, దాసు బాబు, లక్ష్మి, చిట్టెమ్మ, కష్ణమూర్తి, అల్లా బాషా, కన్నయ్య, ప్రసాద్, ప్రభాకర్, మొగిలమ్మ, షణ్ముగం పాల్గొన్నారు.

మినీ బైపాస్ రోడ్డు రోప్ లైట్స్‌తో అలంకరణ

ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు పలమనేరు మదనపల్లి కుప్పం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ బైపాస్ రోడ్డు విద్యుత్ పోల్స్‌కి రోప్‌లైట్స్ అలంకరించినట్లు ముడా చైర్మన్ ఎన్.వెంకట్రెడ్డి యాదవ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ఆదాయం తక్కువ ఉన్న వాటితో పట్టణాన్ని సుందరీకరణలో భాగంగా విద్యుత్ లైట్లు, చెట్లు పెంపకం లాంటి కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే మినీ బైపాస్ రోడ్డు రోప్ లైట్స్ అలంకరించినట్లు చెప్పారు. భీమగానిపల్లి వద్ద సర్కిల్లో శ్రీకష్ణదేవరాయ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని, అందుకు కూడా 15 లక్షలతో సుందరీకరణ చేసేందుకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. యుఎన్ఆర్ సర్కిల్లో కూడా చెట్లు, లైట్లు, విద్యుత్ అలంకరణ కూడా చేశామన్నారు. అలాగే కొండ సముద్రం బైపాస్ రోడ్డు సర్కిల్‌లో కూడా విద్యుత్తు లైట్లుతో సుంద్రీకరణ చేస్తామన్నారు. మదనపల్లి అంబేద్కర్ సర్కిల్లో కూడా ఇలాగే అభివద్ధి చేశామన్నారు. పుంగనూరు పట్టణంలో అంబేద్కర్ సర్కిల్లో గ్రిల్, హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలోని నానాసబ్ పేట వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం అర్బన్ డెవలప్మెంట్ ద్వారా 50లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో వాకింగ్ ట్రాక్‌లో బెంచీలు, విద్యుత్తు లైట్లు, పూలమొక్కలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మున్సిపల్‌చైర్మన్ అలీమ్ బాష, జిల్లా వర్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ డీఈ మహేష్, ఏఈ కష్ణకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. 5, 6, 7 తరగతుల విద్యార్థులకు రూ.2500, 8,9,10 తరగతుల విద్యార్థులకు రూ.5000 చెప్పున ఆరుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేసినట్లు కెనరా బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. వీరిలో విద్యార్థినులు గౌతమి, గీతిక, కామాక్షి, మానస, హర్షిత, పవన్‌కుమార్ ఉన్నారు. మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాలసుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు పి.లత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవితే సాధించలేనిది ఏదీ లేదు...

డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ప్రత్యూష



ప్రజాశక్తి- శాంతిపురం: ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ప్రత్యూష అన్నారు. శాంతిపురం మండలం తులసిగ్రామానికి చెందిన ప్రత్యూష మండలంలోని పెనుమాకులపల్లి పంచాయతీ గ్రేడ్5 అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన తర్వాత తాను విద్యనేర్చుకున్న వివేకానంద పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే చదువుకు పేదరికం అడ్డు రాదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తనకు విద్యాపునాదులు వేసిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ప్రత్యూషను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అమ్ము మాలతి, ఉపాధ్యాయులు ఆనంద్, రవి, రమేష్, సరళ, ఎలవరిసి, సోనియా, ఇందు, జయలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు

కరెంటు కోతలతో రైతుల కష్టాలు



ప్రజాశక్తి- కుప్పం: కరెంటు కోతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ కుప్పం పురపాలక సంఘం పరిధిలోని తంబిగానిపల్లి ప్రాంతం రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా క్రిష్ణగిరి పలమనేరు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. రైతుల ధర్నాతో సుమారు గంటపాటు జాతీయ రహదారిపై వాహన రాకపోకలు ఆగిపోయాయి. విషయం తెలుసుకున్న కుప్పం ఎస్సై తన సిబ్బందితో కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసుల చర్చలతో శాంతించిన రైతులు తమ ధర్నా కార్యక్రమాన్ని విరమించుకోవడంతో జాతీయ రహదారిపై రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. అనంతరం రైతులు రెస్కో కార్యాలయానికి చేరుకుని వారి కష్టానష్టాలను తెలియజేస్తూ వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలు అందించాలని కోరుతూ రెస్కో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయానికి ఏడు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేదని, కానీ గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో తీవ్రఅంతరాయం ఏర్పడిందన్నారు. కరెంటు కోతలతో రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారిందని ఆవేదన చెందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో భాగంగా రైతులకు ఎలాంటి కష్టం రాకుండా పరిపాలన అందిస్తానని, ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాను అందిస్తామని హామీ ఇచ్చి రైతులను మోసగించినట్లు తంబిగానిపల్లి కౌన్సిలర్ సెల్వం ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రైతులకు పెద్దపీట వేశామని, కానీ వైసీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత రైతులకు తీవ్ర కష్టాలు మొదలైందని విమర్శించారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారం వచ్చాక రైతులను మోసగించారంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. రైతు కంటనీరు ప్రభుత్వానికి మంచిది కాదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తును అందించి రైతు కష్టాలు తీర్చాలని వారు కోరారు.

అంధకారంలో గ్రామాలు

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలంలో కొన్ని పంచాయతీలో ప్రజలు రాత్రివేళల్లో రోడ్డుపైకి వెళ్లాలంటే చీకట్లో బిక్కుబిక్కుమంటూ భయపడాల్సిన స్థితి. ప్రభుత్వం పట్టించుకోదు.. స్థానిక సర్పంచు నిధులు లేవని చేతులెత్తేశారు. దీంతో వీధుల్లో వీధిదీపాలు వెలుగక పోవడంతో గత ఆరు నెలలలుగా అంధకారంలోనే గ్రామాలు మగ్గుతున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లు వెలగవు.. కొత్తవి ఏర్పాటు చేయరు.. ఉన్న వాటికి మరమ్మతులు చేయరు.. ఇలా జగనన్న పల్లెవెలుగు పథకం నిరుపయోగంగా మారింది.

'నగరికి ఏమి చేశారని వస్తున్నారు'

సీఎం రాకపై గాలి భానుప్రకాష్



ప్రజాశక్తి- నగరి: వైసీపీ పాలనలో నగరి నియోజకవర్గానికి ఏమి చేశారని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నగరికి వస్తున్నారని నగరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, గాలి భానుప్రకాష్ ప్రశ్నించారు. ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చారా.. ఒక్క పరిశ్రమ తెచ్చారా.. గాజుల మండ్యం చక్కెర ఫ్యాక్టరీ తెరిపించారా అని ప్రశ్నించారు. నింద్ర మండల నేటమ్స్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు ఇంత వరకు చెల్లించలేదని, సహకార పాలకేంద్రం తెరిపించకపోగా ఇచ్చిన హామీ తుంగలో తొక్కి కోట్ల విలువైన ఆస్తులను ప్రవేటు సంస్థ అమూల్‌కు కట్టబెడతారని విమర్శించారు. మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత కరెంట్ ఇచ్చి, కరెంటు ఛార్జీలు 8సార్లు పెంచి ప్రజలపై భారం వేసారని గుర్తు చేశారు. మీ పాలనలో ఇసుక, మట్టి దోచేసారని, కొండలు, గుట్టలు మాయం చేసారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 90శాతం పూర్తిచేసిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించలేని చేతగాని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వంని విమర్శలు గుప్పించారు. ఇక్కడ గెలిచిన రోజా జగనన్న భజన మాని హామీలు నెరవేర్చమని అడగాలని సూచించారు. ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న వైసిపి ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు. సమావేశంలో నగరి పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఈఎన్.శ్రీనివాసన్, రూరల్ మండల అధ్యక్షులు శివకుమార్‌రెడ్డి, విజయపురం పార్టీ అధ్యక్షులు రమేష్ రాజు, పుత్తూరు పట్టణ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, టిఎన్ టియుసి రాష్ట్ర సెక్రటరీ కె.బాలాజీ పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో అందుబాటులో 'యూరియా'



ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో యూరియా సిద్ధంగా ఉందని ఆర్‌బికె ఇన్‌చార్జిలు తెలిపారు. వరి పైరు సాగు చేసే రైతులు తమ పంటకు యూరియా వేయడం వల్ల అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని ఇందుకోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలలో యూరియా బ్యాగులను అందుబాటులో ఉంచిందని ఒక బస్తా యూరియా ధర 250 రూపాయలు చెల్లించి రైతులు యూరియా పొందవచ్చునని వారు తెలిపారు.

రాయితీ ఉలవ విత్తనాలు పంపిణీకి సిద్ధం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల పరిధిలో వేరుశెనగ విత్తనాలు వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలను 80శాతం రాయితీతో పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మండలంలోని 13 రైతు భరోసాకేంద్రాల పరిధిలో 139 క్వింటాళ్ల ఉలవ విత్తనాలు రైతులకు 80శాతం రాయితీతో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దష్ట్యా వేరుశనగ పంట వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలు పంపిణీ చేయనున్నారని, విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు విత్తనాలు కచ్చితంగా సాగు చేయాలని దీనివల్ల భూమి ఆరోగ్యంగా ఉంటుందని, దిగుబడిని బట్టి ఆదాయం కూడా ఉంటుందని, పశువులకు మేతగా ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 కిలోల ఉలవ విత్తనాల బ్యాగు రాయితీ పోను రూ.216లు చెల్లించి రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం చూపించి ఆన్లైన్లో పేరు నమోదు చేసుకొని విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఉలవ విత్తనాలు విత్తవచునని మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రాలలోని సిబ్బందిని సంప్రదించాలని రైతులను ఆయన కోరారు.

పుంగనూరు: వర్షాభావం కారణంగా వేరుశనగ పంట సాగు చేయని రైతులకు 80 శాతం రాయితీ పైన ఉలవ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.పుంగనూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో రొంపిచెర్ల 137, పులిచెర్ల 128, సదుం 151, సోమల 139, చౌడేపల్లి 154, పుంగనూరు 459, పెద్దపంజాణి 300, గంగవరం 156, పుంగనూరు డివిజన్ మొత్తం 1622 క్వింటాళ్ళ ఉలవ విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయన తెలిపారు.

పలమనేరు: పలమనేరు వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో ఉన్న రైతులకు 80 శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఉలవలు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు పలమనేరు వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు అన్నపూర్ణాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు డివిజన్ స్థాయిలో ఏడు మండలాలకు పలమనేరు 130 క్వింటాళ్లు, బైరెడ్డిపల్లి 247 క్వింటాళ్లు, శాంతిపురం 112 క్వింటాళ్లు, కుప్పం 1501 క్వింటాళ్లు, వీకోట 121 క్వింటాళ్లు ,రామకుప్పం 140 క్వింటాళ్లు, గుడిపల్లి 94 క్వింటాళ్లు, ఇండెంట్ కోరడమైందని తెలిపారు. మిగిలిన మండలాలకు వారం రోజుల వ్యవధిలో వస్తాయని కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

కర్ణాటక మద్యం కేసులో వ్యక్తి అరెస్టు



ప్రజాశక్తి- సోమల: మండలంలోని ఆవులపల్లె గ్రామానికి చెందిన నాగరాజ అనే వ్యక్తి ఈనెల 6వ తేదీ కర్ణాటక మద్యం అమ్ముతూ పోలీసులను చూసి పారిపోవడంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 23వ తేదీ బుధవారం ఆవులపల్లె వద్ద ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు వెళ్లి అతనిని అరెస్టు చేసి పుంగనూరు కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు.

కార్వేటినగరం సీఐగా సత్యబాబు



ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం సిఐగా సత్యబాబు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన చిత్తూరు వీఆర్ నుంచి కార్వేటినగరం సిఐగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో కార్వేటినగరం సిఐగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ తిరుపతి విజిలెన్స్, అండ్ ఎన్ఫోర్సుమెంట్‌కు బదిలీపై వెళ్లారు. సిఐ సత్యబాబు మాట్లాడుతూ నేరాలు అదుపు చేయడానికి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు కషి చేయాలన్నారు. అదేవిదంగా ఎర్రచందనం రవాణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం రాజకీయ నాయకులు పలువురు నూతన సిఐ సత్యబాబును శాలువలు కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.

ప్రజాసమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి



ప్రజాశక్తి- యాదమరి: ప్రజాసమస్యలపై అధికారులు దష్టిపెట్టాలని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యాదమరి గ్రామపంచాయతీలోని చిన్నంపల్లి, గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాగలాపురం గ్రామంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, ఎస్సీకాలనీలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లను మంజూరు చేస్తానని, నవరత్నాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీ పళని, తహశీల్దార్ హను మంతు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీవో బాల, ఏఈలు గుర్రప్ప, జయ, నవీన్, సురేష్ పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లో వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న గహకల్ప కార్యక్రమం పనులు, ప్రభుత్వ బడులల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని, సంక్షేమ ఫలాల పరిశీలన కార్యక్రమాలను వెల్ఫేర్‌అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అలాగే మహిళా సంరక్షకురాలు గ్రామాల్లో జరుగుతున్న అసంఘటిత కార్యక్రమాలు, అక్రమమద్యం గ్రామాల్లో కొత్త వ్యక్తుల సంచారంపై స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు నాగేశ్వరరావు, రమేష్, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, జిఎంఎస్‌కేలు పాల్గొన్నారు.

కూర్మాయి ఆరోగ్యకేంద్రంలో తనిఖీలు



ప్రజాశక్తి- పలమనేరు : పలమనేరు రూరల్ మండలంలోని కూర్మాయి ఆరోగ్య కేంద్రంలో మండల ఆరోగ్య విస్తరణాధికారి జయశంకర్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా శిశు మరణాలు మాత మరణాలు నివారణ దిశగా ఆరోగ్యశాఖ పనిచేయాలని, ప్రతి ఒక ఆరోగ్య సిబ్బంది సకాలంలో గర్భవతులకు టిడి ఇంజక్షన్లు వేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేసుకునేలా గర్భిణులను చైతన్య పరచాలని అనానరు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు.

ఘనంగా తెలుగు వారోత్సవాలు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు భాష వారోత్సవాలను డిపార్ట్మెంట్ తెలుగు లెక్చరర్ ఎ.చంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జువాలజీ లెక్చరర్ బి.లక్ష్మీప్రసన్న లత, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశు, లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏసి.భరణినాథ్ రెడ్డి పాల్గొని తెలుగు బాష ప్రాముఖ్యతను వివరించారు. సమావేశంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి- సోమల: సదుం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో 24వ తేదీ గురువారం మామిడి రైతులకు మామిడి కోత అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై ఒకరోజు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో ఉద్యాన శాఖ అధికారి సంతోషి కుమారి తెలిపారు.ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందని మండలంలోని మామిడి రైతులంతా తప్పక హాజరు కావాలని కోరారు.